RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 177 పేజీలు: 08 శుక్రవారం12డిసెంబర్ 2025

# డబ్బుతోనే ఎన్నికలను గెలవలేం


ప్రజా గొంతుక డెస్క్ డబ్బుతోనే ఎన్నికలను గెలవగలమని కొందరు భావిస్తారు... కానీ మనం చేసే మంచి పనుల్ని ప్రజలకు నిత్యం వివరిస్తే గెలవగలం. పని చేయడం ఒక ఎత్తు...చేసిన పని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరొక ఎత్తు'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.





## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజా గొంతుక డెస్క్ సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ కృష్ణఆదిత్య గురువారం ప్రకటన విడుదల చేశారు. జనవరి 21లోగా దరఖాస్తులు సమర్పించాలి . ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని తెలిపారు




## 100కే టి20 ప్రపంచకప్ టిక్కెట్

ప్రజా గొంతుక డెస్క్ ప్రత్యక్షంగా వీక్షించేవారి సంఖ్యను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా టిక్కెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ఐసిసి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం నుంచి టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభించినట్లుకొన్ని వేదికల్లో జరిగే మ్యాచ్‌లకు టికెట్ ధరను రూ.100 నుంచి రూ.1000 వరకు మాత్రమే పరిమితం చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..



ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును పొడిగించింది.రాష్ట్రాలలో పశ్చిమ బెంగాల్ లేకపోవడం విశేషం. ఇక్కడ ప్రతిపక్షాలు విషయంలో గగ్గోలు పెడుతున్నాయి తమిళనాడు, గుజరాత్‌లలో, డిసెంబర్ 14 నాటికి ఫారమ్‌లు నింపాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. డిసెంబర్ 19న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుంది

## వణికిస్తున్న చలి



ప్రజా గొంతుక డెస్క్ బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12.2 డిగ్రీలు, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.6 డిగ్రీలు, గాలిలో తేమ 30శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉండగా రాగల మరో మూడు నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయి, చలి తీవ్రత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు హెచ్చరించారు.

## పల్లె పోరులో కాంగ్రెస్ ఆధిక్యం...

ప్రజా గొంతుక డెస్క్ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కాంగ్రెస్ ముందంజలో ఉంది. కాగా ఈ ఎన్నికలో పలు ఆసక్తికర ఘటనలు చోటుచేసుకున్నాయి.తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో మొదటిదశలో 3834 సర్పంచ్ పదవులతో పాటు 27,678 వార్డుసభ్యులకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక జరుగింది. మొత్తంగా 56,19,430 మంది ఓటర్లు ( 27,41,070 పురుషులు, 28,78,159 స్త్రీలు 201 ఇతర్లు) ఓటర్లు ఉన్నారు. వీరిలో కాంగ్రెస్ 1433 స్థానాల్లో, బీఆర్ఎస్ 826 స్థానాల్లో, బీజేపీ 142 స్థానాల్లో విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 395 మంది ఏకగ్రీవాలుగా నిలిచారు. వారిలో కాంగ్రెస్ మద్దతు దారులు 303 మంది, బీఆర్ఎస్ మద్దతుదారులు 47 మంది, బీజేపీ మద్దతుదారులు 6, ఇతరులు 39 మంది ఏకగ్రీవంగా నిలిచారు. దీంతో మొత్తంగా కాంగ్రెస్ 1736 స్థానాల్లో, బీఆర్ఎస్ 873 స్థానాల్లో, బీజేపీ 148 స్థానాల్లో, ఇతరులు 393 స్థానాలను కైవసం చేసుకున్నాయి.







## షిర్డీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీ. సోమన్న న్యూఢిల్లీలోని రైల్ భవన్ నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా తిరుపతి-సాయి నగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా ఊపారు.తిరుపతి-సాయి నగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు మహారాష్ట్ర - ఈ నాలుగు రాష్ట్రాల మధ్య రైల్వే రవాణా సౌకర్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. దీనివల్ల అనేక సుదూర ప్రయోజనాలు కలగనున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12 డిసెంబర్ 2025




## వలిగొండలో మి ఆటలు సాగవు

పైళ్ల శేఖర్ రెడ్డి పై విరుచుకుపడ్డ కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పై భువనగిరి శాసనసభ్యు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగామాట్లాడుతూ వలిగొండలో మి ఆటలు సాగవు అని విరుచుకుపడ్డారు ఉద్యమ చరిత్ర తెలియని నీవు డబ్బుతో ఎమ్మెల్యేవు అయ్యావని ఆయన అన్నారు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఇక మి ఆటలు సాగవు అని అన్నారు వలిగొండలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డిఅని అన్నారు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారుబిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరికలు వలిగొండ టిఆర్ఎస్ పార్టీ నుండి గంగదారి రాములు మామిళ్ల రత్నయ్య పోలేపాక బిక్షపతి పోలేపాక శ్రీశైలం మామిళ్ళ కిరణ్ కుమార్ కృష్ణ స్వామి లు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు



## కాంగ్రెస్ పార్టీ నుండి గుర్రం లక్ష్మారెడ్డి

నోముల మల్లేష్ యాదవ్ సస్పెండ్ పాశం సత్తిరెడ్డిమండల పార్టీ అధ్యక్షులు వలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గురువారంవిలేకరుల సమావేశంలో తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశబోయిన బాలస్వామిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు. కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ ను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామి కి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిలబెట్టిన దేశబోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు గుర్రం లక్ష్మారెడ్డికి నోముల మల్లేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.




## నేడు కూకట్ పల్లి లో ప్రారంభం కానున్న వై-జంక్షన్ లేక్ షోర్

ప్రజా గొంతుక... కూకట్ పల్లి ప్రతినిధిమూసా పేట్: నగరంలో అతి పెద్ద మాల్ అయిన లేక్ షోర్ ను కూకట్పల్లి వై జంక్షన్ వద్ద శుక్రవారంనాడుప్రారంభించినున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు అశ్విన్ పూరి తెలిపారు. ఈసందర్భంగా గురువారం నాడు మాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియాలో తమది 6 మాల్ అని, భారతదేశంలో జనాభా ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో తమ మాల్ ఏర్పాట్లు చేస్తున్న భాగంలో హైదరాబాదులోని కూకట్పల్లి బాలానగర్ ప్రాంతంలో అధిక జనాభా కలిగి ఉన్న ప్రదేశంలో దాదాపు 16 లక్షల ఎస్ఎఫ్టీతో ఈ మాల్ నునిర్మించినట్లు, ఇప్పటికే ఢిల్లీ ముంబై లో ఉన్నాయినీ ఇక్కడ ఉన్న లేక్ షోర్ ఇక్కడ ప్రజలకు సహజమైన ఆహ్లాదకరమైన చుట్టుపక్కల పరిసరాలకు తగినట్లు ఏర్పాట్లు చేసినట్లు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి ..ఫ్రీ సర్టిఫైడ్ గోల్డ్ ను వై జంక్షన్ లేకు షోర్ అందుకుందన్నారు తెలిపారు. ఇక్కడకు వచ్చే ప్రజలు కుటుంబంతో సహా వచ్చి గడిపే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఫ్యాషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ గృహ మరియు వినోదంతో పాటు 5 ఫ్లోర్ లో అందరికీ ఉపయోగపడే విధంగా ఓపెన్ టూ స్కై ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసినట్లు, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలాలను యాక్టివిటీ జోన్లను ఏర్పాటు చేసినట్లు, పివిఆర్ స్క్రీన్లు 9 ఉంటాయన్నారు. రెండు మూడు నెలలు అన్ని షాపులతో పూర్తిగా అందుబాటులోకి వస్తుందని శుక్రవారం నాడు దాదాపు 250 స్టోర్స్ తో ప్రారంభించబడుతుందని ఆయన తెలిపారు.



## టేకుమట్ల 10.వ వార్డు ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపెడతా .మాటూరి లిఖిత సంపత్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామ పంచాయతీ ఎన్నికలలో 10 వార్డ్ నెంబర్ గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న మాటూరి లిఖిత సంపత్ వార్డు ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లతో నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని వార్డులోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని మీ ఇంటి ఆడపడుచు గా వార్డులో ఉన్న సమస్యలు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పదేళ్ళ కాలంలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులను వేడుకున్నారు



## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం.

ప్రజా గొంతుక కొమురవెల్లి: మండల కేంద్రంలోని ఐనాపూర్,రసులబాద్, రామ్ సాగర్,గురువన్నపేట,పోసాన్పల్లి,తపాస్పల్లి,కొమరవెల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ నెల 17న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ సర్పంచ్ పదవికి బి ఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించాలని మరియు వార్డు సభ్యులను కూడా గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా తాడం రంజిత కృష్ణమూర్తి మరియు కందుకూరి సిద్దలింగం గుప్తా, బురగోని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశం సారం బి ఆర్ఎస్ పార్టీ నాయకులను కలవడం జరిగిందన్నారు.బి ఆర్ఎస్ పార్టీ నియమించిన సర్పంచులను ప్రతి ఒక గ్రామానికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న ఆలయానికి బహుకరణ.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి అమీన్పూర్ వాస్తవ్యులైన తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి స్వామివారికి వెండి వస్తువుల రూపంలో దాదాపుగా 500 గ్రాములు తూకంను ఆలయ కార్య నిర్వహణ అధికారి ట%శీ%కశాల వెంకటేష్ విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొమరవెల్లి మల్లన్న మా ఇంటి ఇలవేల్పు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు చిన్న మల్లికార్జున్, మనోహర్, అర్చకులు శివప్రసాద్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## కొప్పుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన.ఎడవల్లి కృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గీయులైనరు అనివార్య కారణాలచేత అందుబాటులో లేని ఎడవల్లి ఈ రోజు కొప్పుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఫారెస్ట్ చారి,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ మరియు స్థానికులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును వినియోగించుకున్న పొదెం వీరయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య భద్రాచలం, నన్నపనేని మోహన్ స్కూల్ పోలింగ్ స్టేషన్ 17/2 వద్ద కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించారు.పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ఆయన ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్ని అర్హులైన ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.భద్రాచలం ప్రాంతంలో పోలింగ్ శాంతియుతంగా, ప్రజల్లో ఉత్సాహంగా కొనసాగుతోందని ఆయన అభినందించారు.



## గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వండి. "స్వతంత్ర అభ్యర్థి గౌండ్ల కనకరాజు"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)డిసెంబర్11::మద్దూరు(దూల్మిట్ట) మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా గౌండ్ల కనకరాజు గ్రామ అభివృద్ధికి పట్టుదలతోనే ప్రజలకు సేవ చేస్తానని గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, "కత్తెర గుర్తుకు" ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గాగిళ్ళాపుర్ గ్రామ ప్రజలను వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యతతో పాటు అభివృద్ధి చేస్తూ, ప్రేమించడం తప్ప ద్వేషించడం తెలియని నాకు ఒక అవకాశం ఇవ్వండి అందరినీ కలుపుకుంటూ మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు. తాను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి గల ముఖ్య కారణం ప్రజల్లో చైతన్యవంతం తీసుకురావాలని, మార్పు కోసమే తాను బరిలోకి వచ్చానని ఈ ఒకసారి అవకాశం ఇస్తే గ్రామం ఎలా మారుతుందో పనిచేసి చూపిస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా కులమత బేధాలు లేని సేవాభావంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామానికి పూర్తి సమర్పణ చేసి పనిచేస్తానంటూ తెలియజేశారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బంది ద్వారా గ్రామ పరిశుభ్రతను స్థిరంగా నిర్వహించడం తాగునీటి సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, రాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రతి వీధిలో సిసి రోడ్లు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం వంటి, అదేవిధంగా అప్రమత్తతగా ప్రజల సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారాలు చూపిస్తానని తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మృత్యురాలి కుటుంబానికిచేయూత



ప్రజా గొంతుక కొమరవెల్లి : మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ బుధమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఆర్ ఫౌండేషన్ మరియు చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొమరవెల్లి మండలానికి సంబంధించిన ప్రజలవాటి అవసరాల గురించి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మరియు ఆర్థిక సహాయం వంటి అనేక రూపంలో అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఫౌండేషన్ సభ్యులు, మరియు ఐనాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అతడే ఒక సైన్యం:రామాజిపేటసర్పంచ్‌బరిలో‘వాసరిరవి’





చేసిన పనులే ఆయన్ను ముందుకు నడిపిస్తున్నాయ్.ప్రజ గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం, రామాజిపేట గ్రామ ప్రజల ఊహల్లో, మాటల్లో ఒక పేరు ం వాసరి రవి. పదవికి ఎదురు చూసే నాయకుడు కాదుబీ పని జరిగేవరకు వెనక్కి తగ్గని వ్యక్తి. అందుకే గ్రామస్తులు ఆయన్ను “అతడే ఒక సైన్యం” అని పిలుస్తారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో, అదే అభివృద్ధి సంకల్పంతో మళ్లీ సర్పంచ్ బరిలో అడుగుపెడుతున్నారు.పాఠశాల దశను మార్చిన నిర్ణయం సర్పంచ్‌గా పని చేసిన కాలంలో రామాజిపేట ప్రభుత్వ పాఠశాలకు వాసరి రవి ఇచ్చిన దిశ ప్రత్యేకం. గ్రామ పిల్లలు నగర పిల్లలకు ఏమాత్రం తగ్గకుండా ముందుకు రావాలంటే ఇంగ్లీష్ మీడియం అవసరమని భావించి, పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించిన వ్యక్తి ఆయనే. ఈ నిర్ణయంతో పాఠశాలకు కొత్త జీవం వచ్చింది. తల్లిదండ్రుల విశ్వాసం, పిల్లల చేరిక ం రెండూ పెరిగాయి.రోడ్లు, డ్రైనేజ్%ౌ% కనిపించే అభివృద్ధిఅభివృద్ధి ‘చూపు విందు’గా ఉండాలని విశ్వసించిన రవి, అవసరమున్న ప్రతి వాడ, ప్రతి వీధిని పరిశీలించి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలను సిద్ధం చేశారు. పదేళ్లుగా చెప్పుకుంటూ వచ్చిన సమస్యలు ఆయన కాలంలో తీర్చబడ్డాయి.“పని చేస్తే రవి లా చేయాలి” అని గ్రామంలో ఇప్పటికీ పెద్దలు చెప్పుకునేలా పనులు తీశారు.ప్రజల్లో అతని గుర్తు ం మహిళల ‘పర్స్’వాసరి రవి పేరు వినగానే గ్రామంలో మహిళలకు గుర్తుకు వచ్చేది ఒక ప్రతీక ం పర్స్.ప్రతి ఇంటికీ వెళ్లి, సమస్యల్ని స్వయంగా విని, పరిష్కారం కోసం తిరిగే ఆయనకు గ్రామ మహిళలు ఇచ్చిన గౌరవానికి చిహ్నమే ఆ ‘పర్స్’. నాయకుడు–ప్రజలు మధ్య ఉన్న దూరాన్ని తొలగించిన అరుదైన నేతగా ఆయన నిలిచారు.అజెండా స్పష్టంగా%ౌ% అడుగు దృఢంగాగ్రామ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రతి ఇంటికి చేరే సేవ ం ఇవే రవి మళ్లీ బరిలోకి రావడానికి ఆధారాలు.ఆయన చేసిన పనులే ఆయన్ని ముందుకు నడిపిస్తాయనే నమ్మకం రామాజిపేట ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.“రామాజిపేట ఇంకా ముందుకు వెళ్లాలి%ౌ% అందుకోసం మరోసారి మీ సేవలోకి” ం వాసరి రవిరామాజిపేటను తన స్వంత ఇంటిలా భావించి, అభివృద్ధిని తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకున్న రవి, ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు మళ్లీ లభిస్తాయనే నమ్మకంతో సిద్ధంగా ఉన్నారు.ఆధ్యాత్మిక సామాజిక సేవ ధ్యేయంగా అడుగులు... తాను నమ్ముకున్న మల్లన్న స్వామి ఆశీస్సులతో శ్రీరాముని అడుగుజాడల్లో నడుస్తూ మొదటినుండి స్వాధ్యాయ భగవత్ కార్యం తో రామాజీపేట పేరు చిరస్థాయిగా నిలిచేలా ప్రజలందరికీ దాతల సహకారంతో రామాలయ నిర్మాణం మల్లికార్జున స్వామి ఆలయం నల్ల పోచమ్మ తల్లి పునప్రతిష్ట వంటి కార్యక్రమాలు చేపట్టి చిరస్థాయి నిలిచిపోయే చిహ్నాలను నిర్మించారు. రైతుల శ్రేయస్సు కోరుతూ గ్రామంలోని పెద్ద చెరువు కర్ణం కుంట చెరువులను పూడిక తీసి పంట పొలాలు సస్యశ్యామలంగా పండేలా కృషి చేశారు. మహిళల సంక్షేమం కోరుతూ మహిళా సంఘ భవన నిర్మాణానికి నిధులు బతుకమ్మ ఉత్సవాలకు బతుకమ్మ ఘాట్లు నిర్మాణం చేపట్టి మహిళల ఆశీస్సులు పొందారు. ఎన్నడూ లేని విధంగా గ్రామంలో 1200 పైచీలకు పైగా పెన్షన్లను అందించి ప్రతి కుటుంబానికి ఓ బిడ్డగా నిలిచాడు. బిడ్డ నుండి మొదలుకొని వృద్ధాప్య తల్లి వరకు ప్రభుత్వ పథకాలను అందించి తోబుట్టుగా నిలిచారు యువకులను ప్రోత్సహించే విధంగా క్రీడలను నిర్వహించి గ్రామం నుండి ఉన్నతంగా ఎదిగిన విద్యార్థులను ఆత్మీయంగా సన్మానించి ఆదర్శవంతులుగా రూపొందించారు



# వివిధ గ్రామాల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోయ దేవేందర్

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నేలపట్ల,ఎస్ లింగోటం,జై కేసారంబ్ వివిధ గ్రామంలో ఎన్నికల ప్రచారంలొ భాగంగా మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామాలకు నియమించిన ఇన్చార్జిలు మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల వెంకటరెడ్డి మలిగే మల్లేష్ బొబ్బిళ్ళ రాజేందర్ ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు పస్తం గంగారాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేసి గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మ మల్లేష్ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని మన గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.గ్యాస్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారీటితో గెలిపించగలరని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో దోనూరి వెంకట్ రామ్ రెడ్డి, పనుమటి శివా రెడ్డి చీమకండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 9వవార్డుఅభ్యర్థిఅమరావతి ఇంటింటి ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ బీ(చౌటుప్పల్) ప్రజా సమస్యలు తీర్చడానికి వాడ వాడల తిరుగుతూ ఓటర్లను కలుస్తూ స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బొమ్మ అమరావతి కోరారు.వార్డు సమస్యలను పరిష్కారం కోసం నేను ముందుంటానని సమస్య వచ్చిన దానిని పరిష్కరించడానికి కృషి చేస్తానని వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా ముందుంటానని కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డ్ అభ్యర్థి బొమ్మ అమరావతి తెలిపారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని బొమ్మ అమరావతి స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గెలిపించాలని కోరారు.




# సర్పంచ్ స్థానం ఎవరిదో?

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 11 కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలోని ధన్బాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ పీఠం మరోసారి రాజకీయ పోరుకు వేదికైంది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా, ఈ స్థానం కోసం తొలుత ముగ్గురు నామినేషన్లు వేయగా, ఒకరు విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో, అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ (గతంలో టీఆర్ఎస్) బలపరిచిన అభ్యర్థికి మధ్య నువ్వా నేనంటూ పోరు తప్పదని స్పష్టమవుతోంది. అధికార పక్షం వ్యూహం: అధికార పార్టీ కాంగ్రెస్ ఈ సర్పంచ్ పీఠాన్ని దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. మండలంలో తమ పట్టును నిరూపించుకోవడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక నేతల సహకారంపై ఆధారపడుతూ, ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తోంది. ప్రతిపక్షం సవాల్: ప్రత్యర్థిగా నిలబడింది, గతంలో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి భార్య. ఈమె బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి. మాజీ సర్పంచ్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు, ఆయనకున్న వ్యక్తిగత పరిచయాలు, స్థానికంగా ఉన్న సానుభూతిని పెట్టుబడిగా చేసుకొని ఎన్నికల బరిలోకి దిగింది. అధికార పార్టీకి దీటైన పోటీ ఇచ్చేందుకు సిద్ధమైంది.గ్రామంలో ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్యే పోరు కేంద్రీకృతమవడంతో, ఎన్నికల వాతావరణం గరం గరంగా మారింది. ధన్బాద్ గ్రామంపై ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి ఇరు పక్షాలు విస్తృత ప్రచారం, ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యాయి. మాజీ సర్పంచ్ పాలనపై కాంగ్రెస్ విమర్శలు, ప్రస్తుత అధికార పార్టీ వైఫల్యాలపై బీఆర్ఎస్ ప్రచారాలు జోరందుకున్నాయి.ఫలితంపై సర్వత్రా ఆసక్తి:అధికార పార్టీ బలగాలను, మాజీ సర్పంచ్ అనుభవాలను, స్థానిక పట్టును ఉపయోగించుకుంటున్న ప్రతిపక్షం అభ్యర్థిని ఈ పోరులో ఎవరు ఓడిస్తారు? ధన్బాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం చివరకు ఎవరికి దక్కుతుందో అనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ హోరాహోరీ పోరులో గెలుపు ఎవరికి దక్కుతుందో తెలుసుకోవడానికి గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తంగడపల్లి చెరువు నుండి నీటిని విడుదల చేసిన ఉబ్బు వెంకటయ్య



ప్రజా గొంతుక న్యూస్,(చౌటుప్పల్)చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి చెరువు నిండిన సందర్భంగా కాలువలు మరమ్మతు చేసి(తూము తీయడం) నీళ్లు విడుదల చేసిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తంగడపల్లి చెరువు ద్వారా రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు సకాలంలో సాగు చేసుకుని పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కట్ట మైసమ్మకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో తంగడపల్లి మాజీ సర్పంచ్ దైద జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కేతరాజు అచ్చయ్య కొండూరు వెంకటయ్య బాలగోని వెంకటేశం అంతటి బాలరాజ్ రావుల స్వామి సామకూర యాదయ్య కేతరాజు గోపాల్ కేతరాజు రాజు బత్తుల లింగస్వామి ఊదరి మహేష్ జిట్టా రమేష్ చిత్రాల శ్రీను గట్టు వెంకటేష్ రావుల నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలే నా బలగం నా బలగం



సురుగు గౌరీ శ్రీనివాస్ సర్పంచ్ అభ్యర్థి ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్)గ్రామ అభివృద్ధి కోసం మాకు ఒక అవకాశం ఇవ్వాలని చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ గ్రామ ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ నా బలం నా బలగం గ్రామ ప్రజలేనని అన్నారు. గ్రామంలోని 7,8 వార్డ్ లలో ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారి వెంట 8 వ వార్డ్ అభ్యర్థి ఊదరి రమేష్ గౌన్ గుర్తుకు, 7 వ వార్డు అభ్యర్థి బొమ్మ శ్వేత గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లలను ఆమె కోరారుు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12
డిసెంబర్ 2025



# మొక్కలను నాటి ప్రకృతిని కాపాడుట మానవుని బాధ్యత

ప్రజా గొంతుక న్యూస్‌బీ(చౌటుప్పల్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్లో విద్యార్థుల జన్మదినం సందర్భంగా మొక్కల పంపిణీ చేసిన ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యార్థులకు తమ జన్మదినం సందర్భంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్క చొప్పున పంపిణీ చేశారు అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే మొక్కలు నాటి పెంచడం వలన ఉపయోగాలు తెలిపారు విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటి పది రోజు నీళ్లు పోసి పెంచడం వలన తన యొక్క బాధ్యత తెలుస్తుందని అలాగే చెట్లను పెంచడం వలన మనకు ప్రాణవాయువు ఆహారము నీడ గాలిని శుభ్రపరచి వాతావరణ చల్లబరుస్తాయని మరియు మానవ మనుగడకు చెట్లు అత్యంత అవసరం వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు విద్యార్థులకు కూడా ఒక మొక్కలు నాటి ప్రతిరోజు నీళ్లు పోసి ఆ మొక్క చెట్టు అయ్యేంతవరకు పెంచడం వలన తన యొక్క బాధ్యత మరియు క్రమశిక్షణ అలాగే సమాజం పట్ల గౌరవం పెరుగుతుందని చెట్లు మనకు అవసరమైన ప్రాణవాయువును విడుదల చేస్తాయి ఇవి లేకపోతే మన శ్వాసే ఆగిపోతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయులు అనూష శ్రీవాణి రవీందర్ కిరణ్ రజని స్వరూపారాణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి. ఎంపీ వంశీ కృష్ణ .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పార్లమెంటులో జరిగిన సమావేశంలో ఎంపీ తమ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ పిల్లల విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ం విద్య హక్కు ం అమలు ప్రస్తుతం వెలవెలబోతున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు.ఎంపీ మాట్లాడుతూ,కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదు. చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు.నవోదయ, ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి.తమ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని ఎంపీ పారు మండిపడ్డారు.ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. లిధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలని డిమాండ్ చేశారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణ."విద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి, విద్యతోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మారిందని,ఆ అవకాశం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రతి ఎస్ సి, ఎస్టి పిల్లవాడికి కూడా దక్కాలని ఎంపీ అన్నారు.తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# కి" శే" అన్నెం వెంకటేశ్వర రెడ్డి గారికి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కి" శే "అన్నెం వెంకటేశ్వర రెడ్డి గారు గుండెపోటు కారణంగా మృతి చెందినారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు కుర్నవల్లి గ్రామంలో అన్నెం వెంకటేశ్వర్ రెడ్డి గారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరూ పాల్గొనడం జరిగింది.బిలి




# గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# ఓటు వేసే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత మాది

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయకుమార్ గౌడ్ గ్రామంలోని ప్రతి వార్డులో కలియ తిరుగుతూ ప్రతి ఓటర్లు కలుస్తూ ఓటును అభ్యర్థించడం జరిగింది.ఓటు వేసే బాధ్యత మీదని గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాదని గ్రామ ప్రజలకు తెలియజేశారు.గ్రామంలోని ఓటర్లను కలుస్తూ ఉత్సాహంగా ప్రచార కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు.గ్రామ ప్రజల అండదండలతో గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.





# గుంజపడుగు, రచ్చపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసీపీ.

ప్రజా గొంతుక న్యూస్ /మంథని/రిపోర్టర్ నూక రాందాసు మెదటి విడుత పంచాయితీ ఎన్నికలు జరుగుతుందండంతో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తో కలిసి మంథని మండల గుంజపడుగు, రచ్చపల్లి ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలీస్ బందోబస్త్ తో పాటు మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీంచారు. ఈ కేంద్రంలో ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# గౌను గుర్తుకు ఓటేసి గెలిపించండి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (డిసెంబర్11) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 12 వ వార్డు అభ్యర్థి తుడుం స్రవంతి రాజు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ 12వ వార్డు లో ఎటువంటి సమస్యలు ఉన్న ఎటువంటి ఇబ్బందులు ఉన్న వాటన్నింటికీ పరిష్కా మార్గం కనుగొని పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు.పోయిన సారి ఎన్నికలలో ఓడిపోయానని ఈ సారి తప్పకుండా నాకు ఓటువేసి గెలిపించాలని అన్నారు.12వ వార్డు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు గౌను గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఒకటో వార్డు అభ్యర్థి తుడుం స్రవంతి రాజు ఓటర్లను కోరారు.



# సస్పెండ్ చేసే అధికారం నికు లేదు



ని స్థాయి ఏమిటో తెలుసుకోగుర్రం లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులువలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి మమ్ములను సస్పెండ్ చేసే అధికారం నీకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న పాశం సత్తిరెడ్డి కనీసం నీవు వార్డు మెంబర్ గెలవలేని వ్యక్తివి మమ్ములను సస్పెండ్ చేసే అధికారం నీకు ఎక్కడిదని అన్నారు తాను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు రెడ్ల రేపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు నోముల మల్లేష్ యాదవ్.ను భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి బహుమానం ఇస్తామని ఆయన అన్నారు తాము ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తామని అన్నారు పాశం సత్తిరెడ్డి నీకు చేతనైతే దమ్ము ధైర్యం ఉంటే వార్డు మెంబర్.గా గెలువు సంతోషిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నోముల మల్లేష్ యాదవ్ శంకర్ పూర్తి ప్యానల్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం పోలీస్ కమిషనర్.



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ రిపోర్టర్ నూక రాందాసు గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడి ఆమె ఓటర్ గుర్తింపు వివరాలు, వార్డ్ సమాచారం తెలుసుకున్నారు. ఓటు ఎక్కడ పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలో తెలపడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అక్కడున్న పోలీసు సిబ్బందిని సహాయం చేస్తారని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి సమగ్రంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గ్రామ ప్రజలే నా బలం నా బలగం

గుంటూరు పల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల శ్రీకాంత్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ జిల్లా,సంగం మండలం,గుంటూరు పల్లి గ్రామ అభివృద్ధి కోసం మాకు ఒక అవకాశం ఇవ్వాలని సంగేమ్ మండలం గుంటూరు పల్లి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల శ్రీకాంత్ గ్రామ ఓటర్లను కోరారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ...నాకు సర్పంచ్ గా పోటీ అవకాశం కల్పించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ధన్యవాదములు ఆయన సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.నా బలం నా బలగం గ్రామ ప్రజలేనని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.వారి వార్డు నెంబర్లకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లలను కోరారు.



## డివిజన్లు ఏర్పాటు చెయడంలో మార్పులు అవసరం

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.గ్రేటర్ హైదరాబాద్ డివిజన్ నూతన డివిజన్ ఏర్పాటులలో గంధరగోళంగా ఉందని ఒకే బస్తి లోని కొన్ని గల్లీలు ఒక డివిజన్ కి మరికొన్ని గల్లీలు ఇతర డివిజన్లకు కేటాయించారని, ఒకే ఇంటి నెంబర్ కు వచ్చే క్రమ సంఖ్యలు కూడా ఒక్కొక్క డివిజన్ కి కేటాయించారని, చిరునామాలోని పిన్ కోడ్ ఒక్కటే ఉన్నప్పటికీ ఇతర పిన్ కోడ్ లు ఉన్న డివిజన్లకు కేటాయించారని దీనివల్ల ప్రజలకు గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని కావున పునర్విభజన సందర్భంగా జరిగిన లోటుపాట్లను సరిదిద్ది ఒకే బస్తీలో ఉన్నటువంటి అన్ని గల్లీలను ఒకే డివిజన్లో కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని గురువారం గాజుల రామారావు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్. ఈ అంశం పైన జిహెచ్ఎంసి ప్రధాన కమిషనర్ ని కూడా కలిసి అభిప్రాయాలను చెప్పి గతంలో జగద్గిరిగుట్ట లో ఉన్నటువంటి మక్దుమ్ నగర్ లోని అన్ని బస్తీలను కలిసి ఉండేలా చూసి డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతామని అన్నారు. అదేవిధంగా గాజులరామారం డివిజన్ కి దూరంగా ఉన్నటువంటి మిథిలా నగర్ ను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి, సీనియర్ నాయకులు సుంకిరెడ్డి, వంశీలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వండి.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 11 :మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్ర సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా వారాల గణేష్ గ్రామ అభివృద్ధికి పట్టుదలతోనే ప్రజలకు సేవ చేస్తానని గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని,బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శివంపేట గ్రామ ప్రజలను వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యతతో పాటు అభివృద్ధి చేస్తూ, ప్రేమించడం తప్ప ద్వేషించడం తెలియని నాకు ఒక అవకాశం ఇవ్వండి.అందరినీ



కలుపుకుంటూ మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు. తాను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి గల ముఖ్య కారణం ప్రజల్లో చైతన్యవంతం తీసుకురావాలని, మార్పు కోసమే తాను బరిలోకి వచ్చానని ఈ ఒకసారి అవకాశం ఇస్తే గ్రామం ఎలా మారుతుందో పనిచేసి చూపిస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా కులమత బేధాలు లేని సేవాభావంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామానికి పూర్తి సమర్పణ చేసి పనిచేస్తానంటూ తెలియజేశారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బంది ద్వారా గ్రామ పరిశు భ్రతను స్థిరంగా నిర్వహించడం తాగునీటి సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, రాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రతి వీధిలో సిసి రోడ్లు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడం వంటి, అదేవిధంగా అప్రమత్తతగా ప్రజల సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారాలు చూపిస్తానని తెలియజేశారు.



## ఓటు వేసే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత మాది

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (డిసెంబర్ 11) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుడుం వెంకటేష్ గ్రామంలోని ప్రతి వార్డులో కలియ తిరుగుతూ ప్రతి ఓటర్లు కలుస్తూ ఓటును అభ్యర్థించడం జరిగింది.ఓటు వేసే బాధ్యత మీదని గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాదని గ్రామ ప్రజలకు తెలియజేశారు.గ్రామంలోని ఓటర్లను కలుస్తూ ఉత్సాహంగా ప్రచార కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. సందర్భంగా గ్రామ అభివృద్ధి తన ప్రధాన దయమని ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి బాటలో ముందడుగు వేస్తానని గ్రామ ప్రజల అండదండలతో గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా తనను గెలిపించాలని తుడుం వెంకటేష్ గ్రామ ప్రజలను కోరారు.




## ఉత్తమ సేవ పురస్కారం పొందిన..... డాక్టర్ శివ లీలరెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:11నల్లగొండ జిల్లా కనగల్లు మండలానికి చెందిన డాక్టర్ శివ లీల రెడ్డికి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారం శివ లీల చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా కల్లూరు టీటీడీ కళ్యాణ మండపం నందు జరిగింన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి హాజరై అవార్డును అందజేశారు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డ పాటి దాసు, హ్యూమన్ రైట్స్ ఏసు ,ఎనుముల రుక్మిణి సుజాత , లగడపాటి లీలా ప్రసాద్ ,రిపోర్టర్ నాగప్రసాద్ విజయ సంకల్పం జర్నలిస్ట్ పసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు



## పలుసం రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి బి ఆర్ ఎస్ బలపరిచిన వలిగొండ సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు గురువారం వలిగొండ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ వలిగొండ సర్పంచి ఎన్నిక ఒక దొరకు ఒక బీసీ బిడ్డకు జరుగుతున్న ఎన్నిక అని మనమంతా బీసీ బిడ్డ పలుసం రమేష్ ను గెలిపించుకొని బీసీల ఐక్యత చాటుదామని అన్నారు సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్ మాట్లాడుతూమీరంతా నన్ను ఆశీర్వదించి ఓటు వేసి నన్ను గెలిపించినట్లయితే మీకు సేవకుడిలా పని చేస్తానని మీ బిడ్డగా మీ కొడుకుగా నన్ను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారుఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి బి ఆర్ ఎస్ నాయకులు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కోటవెంకటాపురంగ్రామాన్నిఅభివృద్ధి చేయడానికి ఒక అవకాశం ఇవ్వండి

కోట వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ పదవి లేకున్నా గ్రామ సిబ్బంది తోటి కలిసి ప్రతి పనిలో ఉంటూ మన ఊరి అభివృద్ధి కోసం పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం వాటర్ ప్లాంట్ అయిన ఇందిరమ్మ ఇండ్లైన కొత్త రేషన్ కార్డ్ అయిన పింఛన్లైన ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అయినా కులాలు పార్టీలు అనే బేధాలు లేకుండా ఒక మంచి మనసుతో ఏమీ ఆశించకుండా అవినీతి లేకుండా ఊరి మంచి కోసం మన కోసం పనిచేస్తున్నాను.నాకు పదవి మీద వ్యామోహం లేదు పదిమందికి మంచి చేయాలి అనే లక్ష్యంతో పార్టీలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని మీ ముందుకు వచ్చాను.కావున ఈసారి నాకు అవకాశం ఇవ్వండి మన ఊరి అభివృద్ధిని నా భుజాల మీద వేసుకొని పని చేస్తాను.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి మన ఊరు ఐకమత్యాన్ని చూపిద్దాం.అందరం కలిసి మెలిసి ఉందాం.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## కొండాపూర్ గ్రామ ప్రజల

ఋణం తీర్చుకుంటా దేవేందర్ నాయక్ ప్రజా గొంతుక ప్రతినిధి గుగులోతు రమేష్ నాయక్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామం లో సర్పంచ్ ఎలక్షన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోతు దేవేందర్ నాయక్ దాదాపు 421 ఓట్ల అత్యధికంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు కిమని పై ఘన విజయం సాధించారు దేవేందర్ నాయక్ మాట్లాడు ఈ విజయం ప్రజలది వారి సేవకుడిగా పని చేస్తానని నేను ఇచ్చిన హామీలను సకాలంలో జరిగే విదంగా పని చేస్తానని తెలిపారు అలాగే గెలుపు ఓటములు సహజమని ప్రజల తీర్పులను మనం ఆస్వాదించాలని ప్రత్యాధికికిమాని నాయక్ ని ఓదార్చారునాపై నమ్మకంతో చిన్న పెద్ద ప్రతి కార్యకర్తలకి పాదాభివందనం తెలియజేస్తూ మీ దేవేందర్ నాయక్కొండాపూర్ గ్రామ సర్పంచ్

## బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ (డిసెంబర్11) : పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండల



అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బయ్య రమ మరియు వార్డ్ మెంబర్లు బయ్య పైడి వేములపల్లి శ్రీలత మాచర్ల స్వామి గుండబోయిన రఘుపతి భయ్యా సునీత బయ్య రాజు గెలుపు కొరకు నిర్వహించిన ఇంటింటికి విస్తృత కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మక్క ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మక్క,ఎన్నికల మండల ఇంచార్జ్ డా.సిరంగి సంతోష్ కుమార్ గార్లు పాల్గొన్నారుగ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని అందుకే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి బయ్య రమ గారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాయని ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని పింఛన్లను నిలిపివేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు అనంతరం మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులు ఆ నిధులతోనే నిర్వహిస్తారని వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు ఉడుతల మురళి ఉష రెడ్డి సంపత్ రెడ్డి తోపుచర్ల అర్చన మాజీ మండల అధ్యక్షులుఇర్సడ్ల సదానందం మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ,భయ్యా రాజు, వేములపల్లి, శ్రీలత రేవూరి రాజేందర్ రెడ్డి, భయ్యా కళ్యాణి,కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్ ,మాచర్ల స్వామి, గుండెబోయిన రఘు, భయ్యా మాలగం, వెలదే అయోధ్య, వరికేల రామకృష్ణ ,యాట భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12
డిసెంబర్ 2025



# మల్లన్న కళ్యాణ పనులను పరిశీలన.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఈనెల 17న జరగబోయే కళ్యాణ ఏర్పాట్లను ఫెస్టివల్ ఆఫీసర్ తెలంగాణ ఎండోమెంట్ ఆఫీసర్ రామకృష్ణారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు తగు సూచనలు చేశారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలవకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం కళ్యాణ వేదిక మరియు క్యూ కాంప్లెక్స్ మరియు దేవాలయ పరిసర ప్రాంతాలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓం ప్రకాష్, కార్య నిర్వహణ అధికారి ట%శీ%కశాల వెంకటేష్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను

## కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11 ( ప్రజా గొంతుక )హైదరాబాద్ నగరంలోని ఐటీ శాఖ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యొక్క సమస్యలు కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్ లపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గవిచర్ల గ్రామ ప్రజల ఋణం తీర్చుకుంటా

గవిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాషిపాక సదయ్య ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):గవిచర్ల గ్రామం లో సర్పంచ్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాషిపాక సదయ్య మాట్లాడుతూ....నాకు ఈ అవకాశం కల్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు ప్రజలకు వారి సేవకుడిగా పని చేస్తానని నేను ఇచ్చిన హామీలను సకాలంలో జరిగే విధంగా పని చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో చిన్న పెద్ద ప్రతి కార్యకర్తలకి పాదాభివందనం తెలియజేస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా ముందు ఉంచుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలందరికీ వార్డు మెంబర్లతో కలిసి అందరికి సహకరిస్తానని గ్రామ ప్రజల సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నరసింహుల గూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

నరసింహుల గూడెం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోలేపల్లి శివ శంకర్ రెడ్డి ప్రజా గొంతుక /వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):హన్మకొండ జిల్లా,ఐనవోలు మండలం,నరసింహుల గూడెం గ్రామ అభివృద్ధి కోసం మాకు ఒక అవకాశం ఇవ్వాలని నరసింహుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోలేపల్లి శివశంకర్ రెడ్డి గ్రామ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... నరసింహుల గూడెం గ్రామాన్ని బాధ్యతగా తీసుకొని నా యొక్క జీవితంలో నుంచి అంబేద్కర్ స్టాచ్ మరియు గ్రామ అభివృద్ధి పూర్తి బాధ్యత తీసుకుంటానని పోలేపల్లి శివశంకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని నరసింహుల గూడెం గ్రామ ప్రజలను కోరుతున్నాను.అనంతరం ఇంటింటి ప్రచారంలో భాగంగా పోలేపల్లి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ...నాకు సర్పంచ్ గా పోటీ అవకాశం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.నా బలం నా బలగం గ్రామ ప్రజలేనని అన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.వారి వార్డు మెంబెర్స్ కు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లలను కోరారు.







# గోనుపాడ్ సర్పంచ్ 208 ఓట్లతో ఘనవిజయం

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో సరితమ్మ బలపరిచిన అభ్యర్థి రాములమ్మ ఘనవిజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అందరూ ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ అభివృద్ధి కోసం బాండ్ పేపర్ వ్రాసి ఇచ్చిన జినుకల కృష్ణ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్)దండు మల్కాపూర్ గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ లో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నా గుర్తు"ఫుట్ బాల్ గుర్తు పైన మీ అమోల్యమైన ఓటు వేసి నన్ను మన మల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే నేను మల్కాపూర్ గ్రామ ప్రజలకు పైన చెప్పిన విధంగా ముఖ్యమైన కాండీషన్స్ తో ఒక ఒరిజినల్ బాండ్ పేపర్ వ్రాసి ఇచ్చాను.అది సోషల్ మీడియా లో వైరల్ అయిన విషయం అందరికి తెలిసిన విషయమే.కావున గ్రామ ప్రజలకు ముఖ్య విషయం తెలియజేస్తున్నాను. మన మల్కాపూర్ గ్రామము లో సర్పంచ్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్న వాళ్ళు గ్రామ ప్రజలకు అభివృద్ధిపై కాండిషన్ "బాండ్" పేపర్ వ్రాసి ఇవ్వగలరా అని ప్రశించారు.సర్పంచ్ అభ్యర్థి జినుకల కృష్ణ ముదిరాజ్









# వెంకటాపురంలో సాయిబాబా మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం

వెంకటాపురం డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ శిరిడీ సాయిబాబా మందిరం వద్ద ఈరోజు గురువారం భక్తి పూర్వకంగా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి గురువారం జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని శ్రీ సాయిబాబా భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తుడు, స్థానికులు మరియు దంపతులు ప్రత్యేకంగా సేవలో పాల్గొని భక్తులందరికీ ప్రసాదాన్ని సమర్పించారు. "ఓం సాయి, శ్రీ సాయి, జయ జయ సాయి" నామస్మరణతో హారతి ఇచ్చి కార్యక్రమాన్ని సాయి భక్తమండలి ప్రారంభించింది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు "అన్నదాత సుఖీభవ" అంటూ ఆశీర్వచనాలు పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ నమలికొండ,జఫర్ ఘడ్,ఇల్లందు,పర్వతగిరి,కల్లెడ,వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు.సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,ఏసీపీ వెంకటేష్,నర్సయ్య,నాగయ్య తో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు,ఎస్. ఐలు పాల్గొన్నారు.



# డాక్టర్ రామ్మూర్తి యాదవ్, గాయత్రి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా



అయ్యప్ప స్వాములకు అన్నదానంప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమలతో దీక్ష చేస్తారు అని అన్నారు. ఉదయ సంధ్యా కాలం సమయంలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు అని తెలిపారు.స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మా పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఆధ్యాత్మిక హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు అని ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అని ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్, బిలిదే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జంగిలి లక్ష్మి అంజయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో జంగిలి లక్ష్మి అంజయ్య ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన జంగిలి లక్ష్మి అంజయ్య మాట్లాడుతూ స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ లక్ష్మి అంజయ్య అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు.వెనుగుమట్ల గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



## నాంసాని లక్ష్మీ రాజ్ కుమార్ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాంసాని లత రాజ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కలిసి డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి నాంసాని లత రాజకుమార్ ఉదయం 8 గంటల నుండి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున స్థానికంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అండదండలతో అభివృద్ధిలో దూసుకుపోదామని మీ ఓటు లేడి పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లని వేడుకున్నారు



## అధ్యక్షులను నియమించాలని హై కమాండ్ ను కోరుతున్నాను

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):త్వరలోనే గ్రేటర్ వరంగల్ హైదరాబాద్ అధ్యక్షులను త్వరలోనే నియమించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో డి సి సీ నియామకం తర్వాత రేపు కార్పొరేషన్ ఎలక్షన్ ఏప్రిల్ లో తర్వాత ముగియన్నది దాని దృష్టిలో పెట్టుకొని గ్రేటర్ హైదరాబాద్ వరంగల్ ఎలక్షన్ వచ్చే సంవత్సరంలో మేయర్ సీట్లను కైవసం చేసుకోవాలంటే తప్పకుండా గ్రేటర్ అధ్యక్షులను నియమించాలి కోరారు రేపు జరగబోయే కార్పొరేటర్లు గుర్తించే గ్రేటర్ హైదరాబాద్ వరంగల్ ఎలక్షన్ లో అధ్యక్షుల పాత్ర కీలకం మనీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు.





## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో సీనియర్ హై కోర్ట్ అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ను గెలిపించాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:11 జనవరిలో జరగనున్న తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో సీనియర్ హై కోర్ట్ అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సహా అడ్వకేట్ మిత్రులని అభ్యర్థిస్తూ మిర్యాలగూడ మరియు నిడమనూరు కోర్ట్ బార్ కౌన్సిల్ లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్, ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ప్రచారంలో దూసుకుపోతున్న ఏరవేణి లక్ష్మీ రమేష్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎదవేణి లక్ష్మి రమేష్ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు. తిరుమలాపురం గ్రామ అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను లక్ష్మి రమేష్ కోరుకుంటున్నారు



## దుబ్బతండా సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దుబ్బ తండా గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ ఎస్ బలపరిచిన ఆ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన జాటోత్ సత్యావతి రవీందర్ నాయక్ అన్నారు. గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 44 ఓట్ల మెజార్టీతో సమీప అభ్యర్థి పై ఆమె గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పించడంతోపాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జాటోత్ శ్రీనివాస్, భూక్య క్రాంతి కుమార్, శంకర్, నగేష్, శ్రీను, రవీందర్, చింటూ, కృష్ణ, బిక్కు, సంజీవ, నాగు, ప్రవీణ్, వీరన్న,



## తొలి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ..

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:డిసెంబర్:11 తొలి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు. ఓట్ల లెక్కింపు పక్రియలో గొడవలు, అల్లర్లు స్పృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు జిల్లా ఎస్పి.గ్రామాల్లో గొడవలు,అల్లర్లు సృష్టించే వారిపై ప్రత్యేక బృందాల ద్వారా నిఘా ఏర్పాటు.గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకి అనుమతి లేదు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ సూచించారు.

## గొల్లపల్లి చెరువుకు శుభ్రమైన జీవన్‌దాయకం మత్స్యకారుల ఆదరాభిమానాల్ని కాపాడే సంకల్పం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య, ఇటీవల మరింత తీవ్ర రూపం దాల్చింది. గ్రామంలోని వివిధ మురికి కాలువల నుంచి మోర్ల ద్వారా వర్షాల సమయంలో చెరువులోకి నేరుగా చేరుతున్న మురికి నీరు అక్కడి సహజ వాతావరణాన్ని చెడగొడుతూ, చెరువు ఆరోగ్యాన్ని దెబ్బ కొడుతోంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడే ఈ చెరువు, ప్రస్తుతం కలుషిత నీటి ప్రభావంతో ఆవేదనలో ఉంది. ముఖ్యంగా చెరువులో పెంచే చాపలపై ఈ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతోంది. మురికి నీరు చేరడం వల్ల చాపలు సరిగా పెరగకపోవడం, పెద్ద సంఖ్యలో చాపలు అకస్మాత్తుగా చనిపోవడం వంటి సమస్యలు వరుసగా సంభవిస్తున్నాయి.ఈ పరిస్థితి అత్యంత బాధాకరం ఎందుకంటే చెరువు ఆధారంగా జీవనం నడిపే మత్స్యకారుల కుటుంబాలు పెద్ద నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. మత్స్యకారుల కష్టపడి ప్రతిదినం సాగించే వృత్తిని ఈ కాలుష్యం అడ్డుకుంటోంది. చెరువు శుద్ధి లేకపోతే, వారి జీవనోపాధి పూర్తిగా సంక్షోభంలో పడిపోతుందని ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.ఈ నేపథ్యంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కుంభార్కర్ రాజ్యలక్ష్మి%–%అరుణ్ ప్రజలకు ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీ స్థానికుల ఆశలకు కొత్త వెలుగును తెచ్చింది. చెరువు మత్తడి వద్దకు చేరే ఈ మురికి కాలువల నీటిని వేరే దారిలో మళ్లించి, చెరువులోకి ఏ విధంగానూ కలవకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటానని ఆమె ప్రకటించారు. చెరువును శాశ్వతంగా రక్షించేందుకు మురికినీటి ప్రవాహాలపై శాస్త్రీయ పద్ధతిలో నియంత్రణ చర్యలు తీసుకుని, చెరువులోని నీటి నాణ్యతను మెరుగుపర్చేందుకు గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని ఆమె స్పష్టమైన మాట ఇచ్చారు.చెరువు శుభ్రత అంటే కేవలం నీరును రక్షించడం మాత్రమే కాదు – దాని మీద ఆధారపడిన వందలాది మత్స్యకారుల జీవనాధారాన్ని కాపాడడం. రాజ్యలక్ష్మి%–%అరుణ్ చెరువును రక్షించడమే మొదటి కర్తవ్యమని, మత్స్యకారులకు పూర్తి మద్దతుగా నిలబడతామని గ్రామ ప్రజలతో ఆమె చెప్పిన వాగ్దానం అభివృద్ధికి మార్గదర్శకంగా భావించబడుతోంది.గొల్లపల్లి చెరువు మళ్లీ శుభ్రమై, చాపలు పుష్కలంగా పెరిగి, మత్స్యకారుల ఇళ్లలో వెలుగు నిండే రోజులను తెచ్చేందుకు గ్రామం సమైక్యంగా ముందుకు రావాలని, బాధ్యతగల నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. శుభ్రమైన చెరువు – బలమైన భవిష్యత్తు అనే భావనతో, ఈ ఎన్నికల్లో అభివృద్ధిని కోరుకునే ప్రతి ఓటు ఎంతో విలువైనదిగా మారింది.

## గుండ్లపల్లి గ్రామంలో ఏకగ్రీవమైన రెండు వార్డు సభ్యులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 11 :మెదక్ జిల్లా.శివంపేట మండలం గుండ్లపల్లి లో మాజీ సర్పంచ్ గొర్రె వెంకట్ రెడ్డి,పెంజర్ల శ్రీనివాస్, లింగంపల్లి శివయ్య ఆధ్వర్యములో 7 వ వార్డ్ సభ్యులు ఇందూరి మంజుల రాజు 8వ వార్డు దేవునిరేణుక నర్సిములు ఏకగ్రీవంగా ఇరువురు ఎన్నికైనారు. గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చిట్టబోయిన సుజాత మహేందర్ యాదవ్ కు మా పూర్తి మద్దతు ఉంటుందని ఏకగ్రీవమైన వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో వెంకటేష్ గౌడ్,డప్పు నర్సిములు, పోచయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వార్డ్ సభ్యులు మాట్లాడుతూ అన్ని వర్గాల మద్దతు తో మేము ఏకగ్రీవం జరిగిందని గుండ్లపల్లి పెద్దలకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12
డిసెంబర్ 2025

## గ్రామానికి సేవ చేయడానికి వస్తున్నాం...

### సర్పంచ్ అభ్యర్థి జంగిటి సంగీత విద్యానాథ్



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలోని, పడమటి కేశపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జంగిటి సంగీత విద్యానాథ్ ముమ్మరంగా గడపగడపకు ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో మమేకమవుతున్న ఆమెకు భారీగా ఆదరణ లభిస్తోంది. ఈ సందర్భంగా సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో గ్రామంలోనే చేసి చూపిస్తాం. సంపాదించడానికి కాదు గ్రామాభివృద్ధి కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టాముఅని తెలిపారు.తమ కుటుంబం గత 10 సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించిందని, ఆ అనుభవంతోనే ప్రజా సేవను మరింత విస్తరించడానికి రాజకీయ ప్రవేశం చేశామని చెప్పారు. గత దశాబ్దకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతి గడప వద్ద ప్రజలు తమను బ్రహ్మరథం పట్టడం విశేషమని, ఆ ప్రేమను అభివృద్ధితో చెల్లిస్తామని సంగీత విద్యానాథ్ పేర్కొన్నారు.

## రెండేళ్లలో ఎంతో అభివృద్ధి మరో మూడేళ్లు మరింత అభివృద్ధి...

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో గ్రామాలను అభివృద్ధి చేసిందని మరో మూడేళ్లు మరింత అభివృద్ధి గ్రామాలు చెందుతాయని రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. గోపాల్ నగర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి నాంది పలికాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## జనం మెచ్చిన నాయకుడిగా సేవ చేస్తా

### మీరు ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...





**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే జనం మెచ్చిన నాయకుడిగా ప్రజలకు సేవ చేసుకుంటానాని ,తనను గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏం డి ఫిరోజ్ అన్నారు. గత మూడు రోజుల నుండి గ్రామంలో ప్రచారం జోరుగా కొనసాగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ఈ అవకాశం ప్రజలు తనకు బాధ్యతగా అప్పగించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసే భాగ్యం కల్పించాలని కోరారు. నిత్యం ప్రజల లో ఉంటూ 24 గంటలు ఫిరోజ్ అని పిలిస్తే పలికే తనకు ఓటు వేసి గెలిపించి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి....

### సర్పంచ్ అభ్యర్థి వేముల స్వప్నసాగర్



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలోని ,కొన్నే గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేముల స్వప్న సాగర్ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామ భవిష్యత్తు కోసం కీలక హామీలు ఇచ్చారు.మమ్మల్ని ఆశీర్వదిస్తేమన గ్రామాన్ని మండలం చేసి, అవసరమైన కార్యాలయాల నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం విరాళంగా ఇస్తాను అంటూ స్వప్న సాగర్ తెలిపారు. గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.గతంలో జడ్పిటిసిగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉందని, గ్రామ అభివృద్ధి దిశగా ఏం చేయాలనే సమగ్ర అవగాహన ఉందని పేర్కొన్నారు. ప్రజలు తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలో చేస్తానని భరోసా ఇచ్చారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యము అని గంధమల్ల ఆనంద్ అన్నారు. బచ్చన్నపేట గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తమకు వచ్చిన లేడి పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి ప్రజలందరూ నాంది పలికాలని పిలుపునిచ్చారు. గతంలో మా నాన్న గంధమల్ల ఇస్తారి సర్పంచిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ,ఇప్పుడు కూడా ప్రజలు ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శంగా దిద్దుదామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజలు, మాజీ సర్పంచ్ గంధ మల్ల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేద్దాం.



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** గోపాల్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పెరబోయిన కళ్యాణి పరుశురాములు ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తమ బాధ్యతగా తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో కావలసిన పంచాయతీ భవన్ , బస్టాండు, సిసి రోడ్లు, విద్యుత్ తీగల తొలగింపు, నీటి సౌకర్యం, ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. వారికి కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మమ్మల్ని గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు ఒగ్గు కవిత రాజు అన్నారు. బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న వారికి ఉంగరం గుర్తు రావడంతో ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా తమను ఆశీర్వదించాలని కోరారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం ఆశీర్వదించండి...

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడిన గోపాల్ నగర్ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తనకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గిరబోయిన సృజన బాల సిద్ధులు అన్నారు. తమకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, బస్టాండు, విద్యుత్ తీగల సమస్య ,సిసి రోడ్లు, అండ్ డ్రైనేజీ సమస్య ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి తను కృషి చేస్తానని ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు ,పాల్గొన్నారు.

